ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

29.04.2024 సమయం 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశ రాజ్యాంగాన్ని ఎవరు మార్చలేరని , రిజర్వేషన్లను రద్దు చేయలేరని ప్రధానమంత్రి , బిజెపి సీనియర్ నేత నరేంద్ర మోదీ అన్నారు.
2. దేశానికి బలమైన నాయకత్వం అవసరమని బీజేపీ సీనియర్ నేత , కేంద్ర హోం మంత్రి అమిత్ షా చెప్పారు.
3. లోక్ సభ ఎన్నికల ఆరో విడతకు నోటిఫికేషన్ ఈరోజు విడుదల చేశారు. 6 రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతాల్లో 57 లోక్ స భ స్థానాలకు ఈ దశలో ఎన్నికలు జరుగుతాయి.
4. ముస్లింలకు రిజర్వేషన్లు రద్దు చేస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రకటించినట్లు సృష్టించిన వీడియో కేసుకు సంబంధించి - ఢిల్లీ పోలీసులు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీకి నోటీసులు జారీ చేశారు.

## PM- MAHARASHTRA

దేశ రాజ్యాంగాన్ని ఎవరు మార్చలేరని , రిజర్వేషన్లను రద్దు చేయలేరని ప్రధానమంత్రి , బిజెపి సీనియర్ నేత నరేంద్ర మోదీ అన్నారు. మహారాష్ట్రలోని సోలాపూర్ లో జరిగిన బహిరంగ సభలో ప్రధాన మంత్రి మాట్లాడుతూ... అంబేద్కర్ స్వయంగా వచ్చి రాజ్యాంగాన్ని మార్చమని చెప్పినా, రిజర్వేషన్లను రద్దు చేయమని చెప్పినా అది సాధ్యం కాదని వ్యాఖ్యానించారు. ఎవరి హక్కులకూ భంగం వాటిల్లకుండా పేదలకు పది శాతం రిజర్వేషన్ కల్పించామని మోదీ గుర్తు చేశారు. మెడికల్ పరీక్షల్లో ఓబీసీలకు రిజర్వేషన్లు అమలు చేసినట్లు చెప్పారు అలాగే ఎస్సీ,

ఎస్టీ, ఓబీసీ విద్యార్థులకు లబ్ధి చేకూర్చేలా మెడికల్ , ఇంజనీరింగ్ పాఠ్య పుస్తకాలను మరాఠీ వంటి ప్రాంతీయ భాషల్లో కూడా అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. ఎస్సీ , ఎస్టీ, ఓబీసీ కుటుంబాలకు పలు సంక్షేమ పథకాలు చేరేలా ఎన్డీఏ ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రధానమంత్రి పేర్కొన్నారు. ఉచిత రేషన్, ఉచిత వైద్య సేవలు, మరుగుదొడ్లు, విద్యుత్, గ్యాస్, మంచి నీటికి సంబంధించి ప్రభుత్వం చేపట్టిన పథకాలన్నీ సమాజంలోని అణగారిన వర్గాలకు చేరుతున్నాయని మోదీ ధీమా వ్యక్తం చేశారు.

NEWS ON AIR

బీజేపీ

రిజర్వేషన్లను తొలగించాలని, రాజ్యాంగాన్ని మార్చాలని కాంగ్రెస్ తప్పుడు కథనాలను ప్రచారం చేస్తోందని బీజేపీ ఆరోపించింది. న్యూఢిల్లీలో ఈరోజు విలేకరుల సమావేశంలో ఆ పార్టీ ఎంపీ బ్రిజ్ లాల్ మాట్లాడుతూ ... కాంగ్రెస్ - మతపరమైన బుజ్జగింపులకు పాల్పడుతోందని , ఒక వర్గాన్ని ఆకర్షిస్తూ మత ప్రాతిపదికన రిజర్వేషన్లను పొడిగిస్తోందని ఆరోపించారు. మతం ఆధారంగా రిజర్వేషన్ల గురించి రాజ్యాంగం చెప్పలేదని, అయితే, భారత రాజ్యాంగం పేర్కొన్న విలువలకు కాంగ్రెస్ ఎప్పుడూ వ్యతిరేకమని ఆయన అన్నారు. కర్ణాటకలో ఒక ప్రత్యేక మతానికి కాంగ్రెస్ - ఓబీసీ రిజర్వేషన్ కల్పించిందని అన్నారు. బిజెపి - రాజ్యాంగాన్ని మార్చబోతోందని కాంగ్రెస్ ఆరోపించడంపై బిజెపి నాయకుడు అభ్యంతరం వ్యక్తం చేశారు . మరోవైపు బీజేపీ - రాజ్యాంగాన్ని మార్చబోతోందని, రిజర్వేషన్లను రద్దు చేస్తుందని కాంగ్రెస్ ఆరోపించింది. ఇటీవల చాలా మంది బీజేపీ నేతలు రాజ్యాంగాన్ని మార్చడం గురించి మాట్లాడుతున్నారని, ఇది బీజేపీ ఆలోచనను బహిర్గతం చేస్తుందని పార్టీ అధికార ప్రతినిధి సుప్రియా శ్రీనాటే పేర్కొన్నారు. కుల ప్రాతిపదికన జనాభా గణనకు బిజెపి అనుకూలమా కాదా అనేది స్పష్టం చేయాలని సుప్రియా డిమాండ్ చేశారు.

News on air

అమిత్ షా

దేశానికి బలమైన నాయకత్వం అవసరమని బీజేపీ సీనియర్ నేత , కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. బీహార్, బెగుసరాయ్‌లోని జిడి కాలేజ్ గ్రౌండ్‌లో ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ అమిత్ షా... ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బలమైన నాయకత్వం కారణంగా , దేశం కోవిడ్ మహమ్మారికి వ్యతిరేకంగా విజయవంతంగా పోరాడిందని పేర్కొన్నారు. అయోధ్యలో రామాలయాన్ని పూర్తి చేయడం, ఆర్టికల్ 370 రద్దు, ట్రిపుల్ తలాక్ వంటి అంశా ల్లో బలమైన నాయకత్వం దేశానికి సంకల్పాన్ని అందించిందని రుజువైందని అన్నారు. ఇండి-కూటమి దేశాన్ని రాజకీయ అస్థిరత వైపు నడిపిస్తుందని అమిత్ షా ఆరోపించారు. ఈ కూటమి కనుక అధికారంలోకి వస్తే ప్రధానమంత్రి పదవిని కూటమి లోని ఒక్కో పార్టీ ఒక్కో సంవత్సరం చేపడుతూ ఉంటుందని చెప్పారు. రాహుల్ గాంధీ , లాలూ ప్రసాద్, స్టాలిన్, మమతా బెనర్జీ, అరవింద్ కేజ్రీవాల్ వంటి నేతలు ప్రధా నమంత్రి పదవి ని చేపట్టేందుకు ఎదురుచూస్తున్నారని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బలమైన నాయకత్వం వల్లే - పుల్వామా దాడి తర్వాత, పాకిస్థాన్‌కు - భారత్ తగిన గుణపాఠం చెప్పగలిగిందని షా అన్నారు. దేశం నుంచి ఉగ్రవాదం , నక్సలిజాన్ని ప్రధానమంత్రి నిర్మూలించారన్నారు. అంతకుముందు, ఝంఝార్‌పూర్‌లోని నరహియాలో జరిగిన ఎన్నికల ర్యాలీని ఉద్దేశించి షా మాట్లాడుతూ ... వెనుకబడిన తరగతులపై కాకా సాహెబ్ కాలేల్కర్ , మండల్ కమిషన్ నివేదికను అమలు చేయనందున కాంగ్రెస్ – వెనుకబడిన తరగతుల వారికి వ్యతిరేకి అయిందని ఆరోపించారు. లాలూ ప్రసాద్ తన కొడుకు బీహార్ ముఖ్యమంత్రి కావాలని , సోనియా గాంధీ తన కొడుకు రాహుల్ గాంధీని ప్రధానమంత్రి కావాలని కోరుకుంటున్నందున ఆర్జేడీ తన స్వార్థ ప్రయోజనాల కోసం కాంగ్రెస్‌తో చేతులు కలిపిందని అమిత్ షా ఆరోపించారు.

NEWS ON AIR

**ELECTION NOTIFICATION:**

లోక్ సభ ఎన్నికల ఆరో విడతకు నోటిఫికేషన్ ఈరోజు విడుదల చేశారు. 6 రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతాల్లో 57 లోక్ సభ స్థానాలకు ఈ దశలో ఎన్నికలు జరుగుతాయి. ఢిల్లీలో మొత్తం ఏడు స్థానాలు హర్యానాలో మొత్తం పది స్థానాలు , ఉత్తరప్రదేశ్ లో 14 స్థానాలు, బీహార్ , పశ్చిమ బెంగాల్లో చెరో ఎనిమిది, ఒడిశాలో 6, ఝార్ఖండ్ లో నాలుగు స్థానాలకు ఆరో విడతలో పోలింగ్ జరుగుతుంది. మే 25వ తేదీన పోలింగ్ జరుగుతుంది. నోటిఫికేషన్ జారీ కావడంతో నామినేషన్ల దాఖలు ప్రక్రియ ప్రారంభమైంది. వచ్చే నెల 6వ తేదీ నామినేషన్లకు చివరి తేదీ కాగా, 7వ తేదీన పరిశీలన జరుగుతుంది. ఉపసంహరణకు మే 9వ తేదీ ఆఖరు తేదీ. మరో పక్క నాలుగో విడత ఎన్నికలకు నామినేషన్ల ఉపసంహరణకు ఈరోజు చివరి తేదీ. 9 రాష్ట్రాలు , ఒక కేంద్ర పాలిత ప్రాంతంలో వచ్చే నెల 13 వ తేదీన 96 స్థానాలకు పోలింగ్ జరుగుతుంది.

News on air

**రాజ్‌నాథ్-స్మృతి**

ఉత్తరప్రదేశ్‌లో ఈరోజు ప్రముఖ నాయకులు నామినేషన్లు దాఖలు చేశారు. బిజెపి అగ్ర నాయకులు, కేంద్ర మంత్రులు రాజ్ నాథ్ సింగ్, స్మృతి ఇరాని ఈరోజు తమ నామినేషన్లను దాఖలు చేశారు. లక్నో పార్లమెంట్ నియోజకవర్గం నుంచి రాజ్‌నాథ్ సింగ్ నామినేషన్ దాఖలు చేశారు. ఆయన ఈ నియోజకవర్గం నుంచి మూడోసారి పోటీ చే స్తున్నారు. బీజేపీ సీనియర్ నేత, ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి , ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ నామినేషన్ వేసేందుకు రాజ్ నాథ్ సింగ్ వెంట ఉన్నారు. నామినేషన్‌కు ముందు రాజ్‌నాథ్ సింగ్ లక్నోలో భారీ రోడ్ షో నిర్వహించారు. పార్టీ నాయకురాలు స్మృతి ఇరాని - అమేథీ నుంచి నామినేషన్ దాఖలు చేశారు. 2019లో రాహుల్ గాంధీని - స్మృతి ఇరాని ఈ స్థానం నుంచి ఓడించారు. మరోవైపు రాష్ట్రంలో తదుపరి దశ ఎన్నికల ప్రచారం జోరందుకుంది. ఫిరోజాబాద్ జిల్లాలో జరిగిన ర్యాలీలో బీజేపీ సీనియర్ నేత, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ ప్రసంగించారు. సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు, అఖిలేష్ యాదవ్ ఈరోజు ఎటా ,

హత్రాస్, ఆగ్రా జిల్లాల్లో ర్యాలీలను ఉద్దేశించి ప్రసంగి  స్తారు. బహుజన్ సమాజ్ పార్టీ అధినేత్రి మాయావతి - బడాయూన్ జిల్లాలో ర్యాలీ నిర్వహిస్తారు.

News on air

**DELHI POLICE:**

ముస్లీంలకు రిజర్వేషన్లు రద్దు చేస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రకటించినట్లు సృష్టించిన వీడియో కేసుకు సంబంధించి ఢిల్లీ పోలీసులు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీకి నోటీసులు జారీ చేశారు. అన్ని రిజర్వేషన్లు రద్దు చేస్తామని అమిత్ షా చెప్పినట్లు ఆ వీడియోను దురుద్దేశ్యంతో రూపొందించారని పోలీసులు తెలిపారు. ఇందుకు సంబంధించి ఢిల్లీ పోలీసుల బృందం గాంధి బవన్ కు చేరుకుని పార్టీకి నోటీసు జారీ చేసింది. అంతకుముందు బిజెపి ఐటి విభాగం అధిపతి అమిత్ మాల్వియా మాట్లాడుతూ... తెలంగాణ కాంగ్రెస్ పార్టీ హింసను ప్రేరేపించే దురుద్దేశ్య పూర్వక వీడియోను వైరల్ చేసిందని చెప్పారు. దీంతో పోలీసులకు 2 పిర్యాధులు అందాయి. ఇందులో ఒకటి బిజెపి నుంచి, రెండవది హోం మంత్రిత్వ శాఖ నుంచి నిన్న అందాయి. దరిమిలా ఢిల్లీ పోలీసులు ప్రత్యేక సైబర్ విభాగం  FIR నమోదు చేసింది. ఫేస్ బుక్, ట్విట్టర్ లో అమిత్ షా కు విరుద్దంగా వీడియోలను వైరలు చేసినట్లు ఆ పిర్యాధులో పేర్కొన్నారు.

**SHANKAR**

ADD DELHI POLICE:

కేంద్ర హోం మంత్రి అమిత్ షా మార్ఫింగ్ వీడియోను సామాజిక మాధ్యమంలో వైరల్ చేసిన కేసుకు సంబంధించి ఎల్లుండి తమ ముందు హాజరవ్వాలని ఢిల్లీ పోలీసులు పిసిసి అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నోటిసులిచ్చారు. ఎక్స్  సామాజిక మాధ్యమంలో ఈ వీడియోను పోస్ట్ చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సహా ఐదుగురికి పోలీసులు నోటిసులిచ్చారు. రేవంత్ రెడ్డి తన మొబైల్ తో సహా హాజరుకావాలని కోరారు.

SDP

**RAJNATH-SMRITI**

Today was the day for high-profile nominations in Uttar Pradesh. Senior BJP leaders and Union Ministers Rajnath Singh and Smriti Irani filed their nominations today. Rajnath Singh filed his nomination from Lucknow parliamentary constituency. He is contesting third time from this constituency. Senior BJP leader and Chief Minister of Uttarakhand Pushkar Singh Dhami and Chief Minister of Uttar Pradesh Yogi Adityanath accompanied him during the nomination. Prior to the nomination, Rajnath Singh held a mega road show in Lucknow. Another party leader Mrs. Irani filed her nomination from Amethi. Last time in 2019, Mrs. Irani defeated then Congress president Rahul Gandhi from this seat. Meanwhile, campaigning has also intensified in the state for the next phase of election. Senior BJP leader and Chief Minister of Madhya Pradesh Mohan Yadav will address a rally in Firozabad district. Samajwadi Party Chief Akhilesh Yadav will address rallies in Etah, Hathras and Agra districts today. Bahujan Samaj party supremo Mayawati will hold a rally in Badayun district.

**PM-MAHARASSHTRA**

Prime Minister and Senior Bharatiya Janata Party leader Narendra Modi today said that nobody in the country can change the constitution or end reservation in the country. Speaking at a public rally in Solapur Maharashtra, Mr. Modi said that even if Baba Saheb himself came and said to end reservations or to change the Constitution, it would not happen. Mr. Modi accused the opposition of spreading lies about changing the constitution and ending reservation. PM Modi said that without taking away anyone's rights, we have also provided 10% reservation to the poor. He added that reservation for OBCs has been implemented in medical exams. He said that his government has provided options for Indian languages like Marathi in medical and engineering studies in order to fulfil the dreams of SC/ST/OBC youths.

PM Modi said that the NDA government has reached every household, every village to connect SC/ST/OBC families with various welfare schemes of the Government. He said that free ration, free healthcare, pucca houses, toilets, electricity, gas, water-all of these have predominantly reached the most deprived sections of society

**AMIT SHAH**

Senior BJP leader and Union Home Minister Amit Shah today said India needs a strong leadership. Addressing his second public meeting at GD College Ground in Begusarai in Bihar, Mr. Shah claimed that due to the strong leadership of Prime Minister Narendra Modi, the country successfully fought against the pandemic of Covid. He said completion of Lord Ram Temple in Ayodhya, abrogation of Article 370 and Triple Talaq shows that strong leadership can give determination to the nation.

Mr. Shah alleged that the INDI-Alliance will lead the country on the path of political instability because they have said that if voted to power the Prime Minister post will be rotated to constituents on the basis of one year term. He said the opposition has so many stakeholders for the Prime Minister post like Rahul Gandhi, Lalu Prasad, Stalin, Mamta Banerjee and Arvind Kejriwal.

Mr. Shah said due to strong leadership of Prime Minister Narendra Modi India has been able to give a befitting reply to Pakistan after Pulwama attack whereas earlier during the 10 years rule of UPA the terror attacks were rampant. He said the Prime Minister has eradicated terrorism and Naxalism from the country.

Earlier, addressing an election rally at Narahiya in Jhanjharpur Mr. Shah alleged that Congress is anti-backward because it did not implement the Kaka Saheb Kalelkar and Mandal Commission report on backward class. Mr. Shah said RJD has joined hands with Congress for its vested interest because Lalu Prasad wants his son to be the Chief Minister of Bihar and Sonia Gandhi wants her son Rahul Gandhi to be the Prime Minister.

**BJP**

BJP today accused Congress of spreading false narrative that it wants to take away reservation and change the constitution. Addressing a press conference in New Delhi, party MP Brij Lal alleged that Congress is doing religious appeasement and is extending reservation on religion basis to woo one particular community. He said the Constitution doesn’t talk about the reservation based on religion, however, Congress has always been against the values enshrined in the Indian Constitution. He said Congress gave OBC reservation to one particular religion in Karnataka. The BJP

leader also attacked Congress over its allegation that BJP is going to change the constitution and said that it was under Congress rule when the maximum amendments and changes were brought in the Constitution. Meanwhile, Congress reiterated its allegation that BJP is going to change the constitution and abolish reservation. Party spokesperson, Supriya Shrinate told the media that ruling party is on backfoot after two phases of Lok Sabha election and it is trying to create misconception about Congress manifesto. She claimed that many BJP leaders have talked about changing the constitution recently which exposes the mindset of BJP. The Congress leader asked BJP to clarify whether it is in favour of caste-based census or not.

**DELHI POLICE:** Delhi Police issued a notice to the State Congress' unit in connection with a doctored video of Senior BJP Leader and Union Home Minister Amit Shah in which he indicated a commitment to abolish reservation quotas for Muslims. The video was doctored to make it seem that he was advocating scrapping of all reservations, sources said today. A team from the Delhi Police reached Congress Party Headquarters Gandhi Bhavan and served notice to it. Earlier, Amit Malviya, the head of the BJP IT cell, had said that the Telangana Congress faction was circulating a doctored video of Amit Shah, alleging it to be entirely fabricated and capable of inciting widespread violence. The Delhi Police today registered an FIR after two complaints were received by police, one from BJP and another from Union Ministry of Home Affairs (MHA) yesterday. Following this, the Delhi Police Special Cell Cyber Wing's IFSO unit filed an FIR. According to the FIR, some doctored videos are being circulated by users of Facebook and Twitter with an intention to create disharmony among communities which is likely to affect public tranquillity and public order. ---Shankar

**ADD DELHI POLICE:** Meanwhile, Delhi Police has asked TPCC Chief and Chief Minister Revanth Reddy to join the probe on May 1 in connection with Union Home Minister Amit Shah's doctored video being circulated on social media, official sources said. According to sources, the police served notices to five people, including Revanth Reddy, who posted the video on X platform. Congress chief has been asked to appear with his mobile phone allegedly used for posting the fake video on X, according to sources. ---SDP/